విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
పరివర్తన **అవాజ్ దినపత్రిక**లో
పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఆర్.సిలు,
మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఉత్సాహం కలిగిన
యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

పరివర్తన ఆవాజ్

TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక

PARIVARTHANA AWAAZ

పేపర్‌లో యాడ్స్ కొరకు
సంప్రదించండి
9704903467
8886183468

కామారెడ్డి - హైదరబాద్ - వరంగల్ - సంగారెడ్డి | 30-10-2026 శుక్రవారం | సంపుటి:02 సంచిక : 29 | రూ॥ 5-00 పేజీలు : 2

బండ్ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలి...

హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 పరివర్తన అవాజ్ : జిల్లా వాసులకు ఆహ్లాద వాతావరణం అందించేందుకు చేపట్టిన వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.గురువారం వడ్డేపల్లి బండ్ పై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బండ్ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన రిటైనింగ్ వాల్, గ్రిల్స్, టైల్స్, వాష్ రూమ్, లైటింగ్, పెయింటింగ్, జిమ్, కాంపౌండ్ వాల్, తదితర పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు బండ్ కింద ఏర్పాటు చేసే ఫుడ్ జోన్స్ దగ్గర ఉండే సీటింగ్, వాల్ పెయింటింగ్, గ్రీనరీ, పిల్లల ఆట స్థలం వద్ద ఏర్పాటు చేయాల్సిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... బండ్ అభివృద్ధి పనులలో భాగంగా ఫుడ్ కోర్ట్ కు కలర్స్ వేయించాలని, వాటి కి సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా అందజేయాలన్నారు. బండ్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు గ్రీనరీని ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ దీపాలు, వాటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లాలో గుర్తించిన 20 బ్లాక్ స్పాట్లపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 పరివర్తన అవాజ్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సమపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, వాటిలో 17 జాతీయ రహదారులపై ఉన్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంజీఎం నుంచి వెంకట్రామ జంక్షన్ వరకు దెబ్బతిన్న రహదారిని పునరుద్ధరించాలి.. ఎంజీఎం నుంచి వెంకట్రామ జంక్షన్ వరకు మెగా ఇంజనీరింగ్ సంస్థ చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనుల వల్ల దెబ్బతిన్న రహదారిని తిరిగి యథాస్థితికి తీసుకురావాలని రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. రహదారి దెబ్బతినడం వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, రహదారిని పునరుద్ధరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సంపేటలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.. నర్సంపేట ప్రాంతంలో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, ఆయా సమయాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలి.. మధ్యం దుకాణాల సమీపంలో భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నట్లు సమావేశంలో కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అటంకాలు కలగకుండా చూడాలని సూచించారు.రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు.ఈ రోడ్డు భద్రత కమిటీ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నేషనల్ హైవే పిడి భరద్వాజ్,ఆర్ అండ్ బి ఇఇ రాజేందర్, సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్ అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ అక్టోబర్ 29 : దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 6, 2026న వరంగల్‌లోని ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్ననరకాసుర వధ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నరకాసుర వధ కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.వివిధ శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేసి, కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్‌అండ్‌బి ఈఈ రాజేందర్, డీఎంహెచ్‌వో రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మరుపల్ల రవి,ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మారుపల్ల గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

ఏబీసీ కేంద్రంలో కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు వేగవంతం చేయాలి

అగ్నిమాపక భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న



వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 పరివర్తన అవాజ్ : నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టడంతోపాటు, వీధి కుక్కల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను వేగవంతం చేయాలని, ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వెంకన్న అధికారులను ఆదేశించారు.గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, హనుమాన్‌పల్లిలోని జంతు జనన నియంత్రణ కేంద్రం పనితీరు, ములుగు రోడ్డులోని రినోవా ఆసుపత్రి, కిట్స్ కళాశాలలో విద్యాభవనంలో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఒకటో డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్, స్థానిక గృహవాసులతో నేరుగా మాట్లాడి స్వచ్ఛ ఆటోలు ప్రతిరోజూ వస్తున్నాయా, ఇంటింటి నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతోందా అని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా విభజించి స్వచ్ఛ ఆటోలకు అందించాలని ప్రజలకు సూచించారు. రోడ్లపై ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని, పారిశుద్ధ్య పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సంబంధిత జవాన్లను ఆదేశించారు. హనుమాన్‌పల్లిలోని ఏబీసీ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, వీధి కుక్కలకు నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల ప్రక్రియను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న శస్త్రచికిత్సల సంఖ్యను మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్రం నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రతను పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ములుగు రోడ్డులోని రినోవా ఆసుపత్రి, కిట్స్ కళాశాలలో నూతనంగా నిర్మించిన విద్యాభవనాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన అగ్నిమాపక భద్రతా పరికరాలు, ఇతర రక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. నిర్దేశిత భద్రతా ప్రమాణాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లోపాలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కమిషనర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీపీఎఫ్ఓ రాజేశ్వర్‌రావు, పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తన మిత్రుడి కుమారుడి వివాహాన్ని పెద్దగా నిలిచి జరిపించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మిత్రుడి కుటుంబంతో ఆత్మీయ అనుబంధం.. పెళ్లి పెద్దగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే దంపతులు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ అక్టోబర్ 29 : వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు - మల్లేశ్వరి లి తన మిత్రుడి కుటుంబంతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. తన స్నేహితుడు కీ.శే"కాలేశ్వరం ప్రకాశం -- సుజాత దంపతుల ప్రథమ పుత్రుడు సూర్యదేవ వివాహం హిమాన్నితో హనుమకొండలోని కోడెం కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన సతీమణితో కలిసి హాజరయ్యారు. కేవలం అతిథిగా హాజరు కావడమే కాకుండా, తన మిత్రుడి కుటుంబానికి అండగా నిలుస్తూ, పెళ్లి పెద్దగా వ్యవహరించి వివాహ కార్యక్రమాన్ని స్వయంగా ముందుండి నిర్వహించారు. పెళ్లి పీటలపై కూర్చొని వధూవరుల వివాహ వేడుకను సంప్రదాయబద్ధంగా జరిపించారు. తన మిత్రుడి కుమారుడి వివాహాన్ని తన ఇంటి శుభకార్యంగా భావించి, అన్ని బాధ్యతలను తానే తీసుకొని దగ్గరుండి వివాహం జరిపించడం అక్కడికి వచ్చిన బంధుమిత్రులను ఆకట్టుకుంది. స్నేహానికి విలువనిస్తూ, ఆప్యాయతతో కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కలిసిపోయి వివాహ వేడుకలో పాల్గొనడం ద్వారా కాలేశ్వరం ప్రకాశం కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని ఎమ్మెల్యే నాగరాజు చాటుకున్నారు. వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పరస్పర ప్రేమానురాగాలతో నిండాలని ఆకాంక్షించారు. నూతన దంపతులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కుటుంబ సభ్యులందరికీ ఆనందాన్ని పంచుతూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. మిత్రుడి సంతోషాన్ని తన సంతోషంగా భావించి, కుటుంబ సభ్యుడిగా పెళ్లి పెద్ద బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆత్మీయత ఈ వివాహ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

అర్హులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలి: ఆబాద్ పార్టీ అధ్యక్షుడు హస్సన్



పరివర్తన ఆవాజ్ హైద్రాబాద్, అక్టోబరు 29 : ప్రజల సంక్షేమమే లక్ష్యమని గాప్పగా ప్రకటించే ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం అర్హులైన పేదలకు సకాలంలో సహాయం అందించడంలో ఎందుకు విఫలమవుతున్నాయని ఆబాద్ పార్టీ అధ్యక్షులు హస్సన్ ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ప్రకటించడం, వాటి గురించి ప్రచారం చేసుకోవడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదని, నిజమైన అర్హులకు ప్రయోజనాలు అందేలా చూడటమే పాలకుల అసలైన బాధ్యతని స్పష్టం చేశారు. నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం, అర్హత ఉన్నా లబ్ధిదారుల జాబితాలో పేర్లు కనిపించకపోవడం, సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. పథకాలు ప్రకటించడం గాప్ప కాదు. అర్హులకు అందించడమే అసలైన పాలన! వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల ఆర్థిక సాయం, గృహ నిర్మాణ పథకాలు, రైతుల సంక్షేమ కార్యక్రమాలు వంటి ప్రభుత్వ పథకాలపై ఎన్నో పేద కుటుంబాలు ఆశలు పెట్టుకుంటున్నాయి. అయితే దరఖాస్తులు సమర్పించిన తర్వాత తమకు ఎప్పుడు సహాయం అందుతుందో తెలియని పరిస్థితి నెలకొంటే ఆ కుటుంబాల పరిస్థితి ఏమిటని హస్సన్ ప్రశ్నించారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ భారంతో పేదలు సతమతమవుతుంటే.. మరోవైపు తమకు రావాల్సిన ప్రభుత్వ ప్రయోజనాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పజలకు అందించాల్సిన సంక్షేమాన్ని ప్రభుత్వాలు తమ గాప్పతనంగా ప్రచారం చేసుకోవడం కంటే, అర్హులందరికీ ఎలాంటి వివక్ష లేకుండా సకాలంలో అందిస్తున్నాయా లేదా అన్నది సమీక్షించుకోవాలని సూచించారు. పథకాల పేరుతో హామీలు ఇవ్వడం సులభమే కానీ, ఆ హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలోనే ప్రభుత్వ చిత్తశుద్ధి బయటపడుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్నా పేరు లేదా? బాధ్యత ఎవరిది? అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేకపోవడం, దరఖాస్తుల్లో లోపాలున్నాయంటూ స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం, ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి పంపించడం వంటి సమస్యలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హస్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేదలు అధికారుల చుట్టూ తిరగాల్సి రావడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందన్నారు. దరఖాస్తులో ఏదైనా లోపం ఉంటే దానిని స్పష్టంగా తెలియజేసి సరిచేసుకునే అవకాశం కల్పించాలని, అర్హత ఉన్నప్పటికీ పేరు జాబితాలో లేకపోతే అందుకు గల కారణాలను వివరించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం ఏ విధమైన ప్రజాసేవ అని ప్రశ్నించారు. ప్రజల చుట్టూ ప్రభుత్వం తిరగాలి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు కాదు! ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కానీ తమకు రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రజలే పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడటం పాలనా వైఫల్యానికి సంకేతమని హస్సన్ విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ దరఖాస్తులపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని, అర్హులైన వారి వివరాలను పునఃపరిశీలించాలని, పరిష్కారానికి నిర్దిష్ట గడువు విధించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకునే సదుపాయం కల్పించడంతోపాటు, తిరస్కరించిన దరఖాస్తులకు కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. సంక్షేమం హక్కుగా అందాలి. అధికారుల చుట్టూ తిరిగే శిక్షగా మారకూడదు! ప్రభుత్వ పథకాల విజయాన్ని ప్రకటనలతోనో, ప్రచార కార్యక్రమాలతోనో కాలవలేమని హస్సన్ స్పష్టం చేశారు. పింఛను కోసం ఎదురుచూస్తున్న వృద్ధుడి ముఖంలో కనిపించే ఆందోళన, వైద్య ఖర్చులకు సాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబం పడుతున్న బాధ, ఇంటి కోసం దరఖాస్తు చేసుకుని నిరీక్షిస్తున్న నిరుపేద ఆశలు ప్రభుత్వానికి కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేని పాలనకు ప్రచారం చేసుకునే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించిన ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయబద్ధంగా సంక్షేమ ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలు ప్రజలకు భరోసా కల్పించాలి కానీ, అంతులేని ఎదురుచూపులకు కారణం కాకూడదని పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని, పేదల కష్టాలను రాజకీయ ప్రచారానికి పరిమితం చేయకుండా ఆచరణలో పరిష్కరించాలని ఆబాద్ పార్టీ అధ్యక్షులు హస్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

పర్వేజ్ కార్ డెకర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్.



పరివర్తన ఆవాజ్ కామారెడ్డి అక్టోబర్ 29 : కామారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'పర్వేజ్ కార్ డెకర్స్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... పట్టణంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో క్రమంగా అభివృద్ధి సాధిస్తూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అంజాద్, బబ్లు, యూనుస్, జావేద్, సత్యం, భాస్కర్ గౌడ్, చిట్టిబాబు, కో ఆప్షన్ అలీ భీన్ అబ్దుల్లా, నాయకులు నాగరాజు ,సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు జిల్లా ఎస్పీ



పరివర్తన ఆవాజ్ కామారెడ్డి అక్టోబర్ 29 : కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వార్షిక తనిఖీలో భాగంగా భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో సుదీర్ఘంగా మాట్లాడి, వారు నిర్వహిస్తున్న విధులు, అనుసరిస్తున్న విధానాలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భిక్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల తీరు, అనుమానిత వ్యక్తులు, రౌడీషీటర్ల వివరాలు, వారి కదలికలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని కేసు ఫైళ్లు, వివిధ రికార్డుల నిర్వహణను పరిశీలించి, వాటిని ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. రోల్‌కాల్‌ను పరిశీలించి, టెలికాన్ ఫ్రెండ్లీ ద్వారా సిబ్బందికి అందిస్తున్న సమాచారం, సూచనలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి, దర్యాప్తులో జాప్యం జరగకుండా అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించాలని తెలిపారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ కేసుల దర్యాప్తును పకడ్బందీగా పూర్తి చేసి, నిర్ణీత గడువులో చార్జిషీట్లు దాఖలు చేయాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని పటిష్టం చేసి దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లోని కేసు ఫైళ్లు, కేసు డైరీలు, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, ఇతర ముఖ్యమైన రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నవీకరించాలని ఎస్పీ సూచించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ సూచించారు. ఈ వార్షిక తనిఖీలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, భిక్కనూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.నరేష్, భిక్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అనిల్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల నాటికి భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి: మంత్రి పొంగులేటి



పరివర్తన ఆవాజ్ అక్టోబర్ 29 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతం చేసిందని అన్నారు . గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి ఆలయం చుట్టూ జరుగుతున్న పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆర్ అండ్ బి, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అధికారానికి యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ అభివృద్ధి పనులపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ప్రధాన ఆలయాలను అనుసంధానిస్తూ ప్రత్యేక ఆలయ పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలంతో పాటు మార్గంలోని ఇతర ఆలయాలను కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భద్రాచలం ఆలయ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని, ఇదే వేగంతో పనులు కానసాగితే నిర్దేశిత గడువు కంటే సుమారు పది రోజుల ముందుగానే పూర్తి చేయగలమనే విశ్వాసం ఉందని తెలిపారు . ఇప్పటికే కాన్ని స్లాబుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, రాతి కట్టడాలకు సంబంధించిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి వెల్లడించారు. నవంబర్ 15 నుంచి రాతి కట్టడాల పనులను ప్రారంభించి, వాటిని క్షేత్రస్థాయిలో ప్రతిష్ఠించే ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన కాంక్రీట్ పనులతో పాటు మాడవీధులకు సంబంధించిన పనులను కూడా సమాంతరంగా కానసాగిస్తామని చెప్పారు. ఆలయం ఒకవైపు, నివాస ప్రాంతాలు మరోవైపు ఉండటంతో కాండపై రాతిని తాలగించే పనులను అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సి వస్తోందని మంత్రి వివరించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు 24 గంటల పాటు కష్టపడి పనిచేస్తూ ప్రాజెక్టు పురోగతికి కృషి చేస్తున్నారని అభినందించారు. గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. భద్రాచలం పట్టణంలో స్థానిక వర్షాల కారణంగా వరదనీరు నిలిచిపోకుండా, సులభంగా బయటకు వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు ముఖ్యమంత్రి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని, ఆ పనులను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భద్రాచలం ఆలయంతో పాటు పట్టణాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి, గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



పరివర్తన ఆవాజ్ కామారెడ్డి అక్టోబర్ 29 : కామారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా కేంద్రంలోనే మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని, ప్రజలకు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను సులభంగా అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న 14 జిల్లాల్లో కామారెడ్డి 12వ జిల్లాగా నిలిచిందని తెలిపారు. సాధారణ ఆధార్ కేంద్రాలతో పోలిస్తే ఈ కేంద్రంలో మరిన్ని ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. ఆధార్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం, నిలిపివేయబడిన ఆధార్ నంబర్లకు సంబంధించిన సమస్యల పరిష్కార ప్రక్రియ వంటి సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని వివరించారు. గతంలో ఆధార్‌కు సంబంధించిన కాన్ని ప్రత్యేక సేవలు పొందేందుకు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా ఆధార్ సేవలు అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (UIDAI) తరఫున ప్రత్యేక అధికారి కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్బేబా రాణి, ఈడియం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు